
అడల్ట్స్ ఓన్లీ కథ! A

# గుండెమీద సంతకం

ఎన్.శివనాగేశ్వరరావు

పున్నమిచంద్రుడు వెన్నెలవాన కురిపిస్తున్నాడు. వెన్నెల వెలుగులో ప్రకృతి మరింతశోభను సంతరించుకుంది. పూలవాసన గాలిలో మిళితమై, వెన్నెల చల్లదనాన్ని అద్దుకుని అనిర్వచనీయమైన అనుభూతి ముద్రను వేస్తున్నది.

డాబామీద పరిచి ఉంచిన పరుపుమీద పడుకుని సమీర కోసం ఎదురు చూస్తున్నాడు శశాంక. అతని ఒంటిమీద తెల్లటి లుంగీ తప్ప మరేం లేదు.



అతనికా వెన్నెల, పూల పరిమళం ఎంతో బాగా నచ్చాయి. ఆకాశంలో మెరిసిపోతున్న చందమామను చూస్తుంటే అతనికి సమీర అందం కళ్లముందు కదలాడింది. శశాంక హృదయంలో ఒక శృంగారకెరటం ఉవ్వెత్తున లేచింది.

సమీర మెడలో మూడుముళ్ళు వేసి తన స్వంతం చేసుకోవడం శశాంకకింకా కలలాగే ఉంది. ఆమెతో వివాహమై ఆరునెల్లలైనా అతనింకా ఆ నిజాన్ని నమ్మలేకపోతున్నాడు.

శశాంక శరీరం నిండా కోరిక అలుముకుంది. అతనా విరహం భరించలేక పైకి లేచాడు. అప్పుడే సమీర మెట్లెక్కి పైకి వస్తూ కనిపించింది. తెల్లచీర, తెల్ల జాకెట్, జడనిండా మల్లె పూలు... సమీర నడచివస్తున్న రతీదేవిలా కనిపించింది.

శశాంక, సమీరను ఒక్కుదుటున కౌగిలించుకుని ''ఇంతాలస్యమా?'' అన్నాడు. సమీర, అతన్ని దూరంగా తోస్తూ ''ఎముకలు విరిగాయి. మరీ ఇంత మొరటువాడివి అనుకోలేదు'' అంది. ఆమె చిరుకోపం నటించినా అతని కౌగిలి ఇష్టమేనని ఆమె కళ్ళలోని మెరుపుచెప్పకనే చెప్పేసింది.

''పెళ్లికిముందే నా మొరటుతనం తెలిస్తే ఏం చేసేదానివి?'' అన్నాడు. శశాంక నవ్వుతూ. ''నీతో పెళ్లికి ఒప్పుకునేదాన్ని కాదు'' అంది సమీర. ''అప్పుడు నేనేం చేసి ఉండేవాడినో తెలుసా?'' అన్నాడు శశాంక. ''ఏం చేసేవాడివి?'' కుతూహలంగా అడిగింది.

''చచ్చిపోయి ఉండేవాడిని'' అతని మాటల్లోని నిజాయితీ ఆమె హృదయాన్ని తాకింది. సమీర చప్పున అతని పెదవులకు అరచేతిని అడ్డుగా పెట్టి ''సారీ శశాంకా? సరదాగా అన్నమాట నిన్నింత బాధపెడుతుందనుకోలేదు'' అంది.

శశాంక, సమీరను కౌగిలిలోకి తీసుకున్నాడు. ఆమె, అతని కౌగిలిలో కరిగిపోతూ, ''సిగ్గేస్తుంది'' అంది. ''ఎందుకు?'' అన్నాడు శశాంక.

''అక్కడొకరు మనల్ని తొంగిచూస్తున్నారు'' అంది సమీర. ''ఎక్కడ?'' శశాంక ఆమెకు దూరంగా జరిగా డు. సమీర అతని

ఎడబాటు భరించలేనట్లు దగ్గరకు లాక్కుని 'అక్కడ' అంటూ ఆకాశంలోని చందమామను చూపించింది.

శశాంక హాయిగా నవ్వేస్తూ ''అతనేం మనవంక చూడ్డం లేదు. తారకలతో సయ్యాట ఆడుతున్నాడు'' అన్నాడు. సమీర అందంగా నవ్వింది. ఆమె తెల్లని పలు వరుస తళుక్కున మెరిసింది. శశాంక తన పెదవులతో ఆమె పెదవులు అందుకున్నాడు.

సమీర అభ్యంతరం చెప్పలేదు. ఇద్దరూ పరుపు మీద వాలారు. అతనామెను అల్లుకుపోయాడు. ఒకరి స్పర్శ మరొకరికి గిలిగింతలు పెట్టసాగింది. అంతవరకూ ఆ అనుభవం తెలియనట్లు, అదే తొలిరాత్రి అయినట్లు ఒకరికొకరు హత్తుకుపోయారు.

క్షణాలు కరిగాయి. ఆవేశం ఆవిరైంది. ఇద్దరి వదనాల్లో ఆ అనుభవం తాలూకు తృప్తి పరిపూర్ణంగా గోచరమైంది.

శశాంక, ఆమె చేతిని తన గుండె మీదకులాక్కుని ముద్దాడుతూ ''సమీరా! ఐయామ్ సోలక్కీ!'' అన్నాడు. అతనామాట రోజుకోమారైనా అంటాడు. అతనేం చెబుతాడో తెలిసినా ''ఎందుకని?'' అని ప్రశ్నించింది సమీర. అతని సమాధానం ఆమె హృదయానికెంతో ఇష్టం.

''నీలాంటి అందని చందమామను అందుకున్నందుకు'' చెప్పాడు శశాంక.

''నేనేం అందని చందమామను కాదు. మామూలు ఆడపిల్లను'' అంది సమీర. ''ఏంకాదు. అందాలరాశివి, ఐశ్వర్యవంతురాలివి. నాకోసం అయిన వాళ్ళని కాదనుకుని నాతో పెళ్లికి సిద్ధపడడం నా అదృష్టం కాక మరేమిటి?'' అన్నాడు శశాంక.

''నీ గొప్పతనం నీకు తెలియదు శశాంకా? నీ అమాయకత్వం, కల్మషం తెలియని మనసు నాకెంతో ఇష్టం. అవే నన్ను నీకు దగ్గర చేసాయి. నిజంగా ఐ లవ్యూ!'' సమీర అతనివైపుతిరిగి హృదయానికి హత్తుకుంది.

ఆడవాళ్లు ఐశ్వర్యాన్ని ఇష్టపడతారంటారు. నీవేంటి సమీరా! ఐశ్వర్యాన్ని వదులుకుని పేదరికాన్ని వరించావు. నేను నీకు సంతోషాన్ని ఇవ్వగలనా?'' అన్నాడు శశాంక.

''సంతోషానికి నిర్వచనం ఏమిటో చెప్పగలవా?'' ప్రశ్నించింది సమీర.

''చీరలు...నగలు...ఫ్లయిట్స్‌లో ప్రయాణాలు...స్టార్ హోటల్స్...'' అంటూ ఇంకా ఏవేవో చెప్పబోయాడు శశాంక.

> శశాంక తన పెదవులతో ఆమె పెదవులు అందుకున్నాడు. ఇద్దరూ పరుపు మీద వాలారు. అతనామెను అల్లుకుపోయాడు. ఒకరి స్పర్శ మరొకరికి గిలిగింతలు పెట్టసాగింది. అదే తొలిరాత్రి అయినట్లు ఒకరికొకరు హత్తుకుపోయారు.

సమీర అతన్ని వారిస్తూ ''నాదృష్టిలో సంతోషానికి నిర్వచనం అది కాదు. ఇష్టమైన వ్యక్తితో జీవితం పంచుకోగలగడం... ఒకరికొకరు తోడుగా, జగమంతా తామిద్దరే అన్నట్లు జీవితమంతా బ్రతకటం... అదే సంతోషమంటే'' చెప్పింది.

''అయితే ప్రేమను తింటూ బ్రతికేద్దామా? డబ్బుతో పనేం లేదా?'' అన్నాడు కొంటెగా శశాంక.

''డబ్బుతో అవసరముంది శశాంకా? అది కొంతవరకే. డబ్బే శాశ్వతం అనుకునేట్లు మాత్రం బ్రతకకూడదు. డబ్బును మించినవి జీవితంలో ఉన్నాయన్న సత్యం నీవు విస్మరించకూడదనే తాపత్రయం'' అంది సమీర.

''అలానే సమీరా! నీవు మనసు విప్పి చెప్పిన ఈ మాటలు జీవితాంతం గుర్తుంచుకుంటాను. ప్రామిస్!'' శశాంక, సమీరను దగ్గరకు తీసుకున్నాడు.

★★★

విశాలమైన రెండతస్తుల భవంతి ముందున్న లాన్‌లో అటూ, ఇటూ తిరిగాడుతున్నది సమీర. లాన్‌మీదపడిన వెన్నెల వెండిలా మెరుస్తున్నది. చిరుగాలికి కదలాడుతున్న రంగురంగుల గులాబీల మీద వెన్నెల పడి కొత్త అందాలు దిద్దుతున్నది.

సమీరకు మాత్రం ఆ వెన్నెల చల్లగా అనిపించలేదు. వేడిగా అనిపించింది. హృదయం నిండా అశాంతి అలుముకుంది. చేతికున్న రిస్ట్‌వాచ్ వంక చూసింది. వెన్నెల వెలుగులో వాచ్ పదిగంటలు చూపించింది. సమీర సన్నగా నిట్టూర్చింది. వద్దనుకుంటూనే గేటు వంక చూసింది. శశాంక కారు ఇంకా రాలేదు. ఎంతవద్దనుకున్నా ఆమె మనసు శశాంక కారు హారన్ సవ్వడి కోసం ఎదురుచూస్తున్నది.

ఆ రోజు వాళ్ళ పెళ్లిరోజు. సమీర ఆ రోజు కోసం నెలరోజుల నుంచి ఎదురుచూస్తున్నది. ఆ రోజు భర్తతో ఎలా గడపాలో ప్లాన్ చేసింది. అయినా మనసులో అనేక సందేహాలు. ఎప్పుడూ బిజినెస్ వ్యవహారాలతో బిజీగా ఉండే భర్త ఆ రోజైనా తనకు అపాయింట్‌మెంట్ ఇస్తాడా? అని సందేహపడింది.


ఎందుకంటే పెళ్లయిన అయిదేళ్లలో సమీర, భర్తతో కలిసి గడిపిన రాత్రులకంటే అతని కోసం ఎదురుచూస్తూ గడిపిన రాత్రులే ఎక్కువ.

ఆ విషయమై సమీర చాలాసార్లు భర్తతో గొడవపడింది. ''నాకంటే మీకు డబ్బు సంపాదనే ముఖ్యమా?'' అని ఆమె గొడవపడిన ప్రతిసారీ శశాంక, సమీరను హృదయానికి హత్తుకుంటూ ''నేను కష్టపడి సంపాదించేది ఎవరికోసం డియర్? నీకోసం, పుట్టబోయే బిడ్డలకోసమే కదూ!'' అని ఆమె పెదవుల మీద ముద్దుల ముద్రల్లు వేసేవాడు. సమస్యను మరింత జటిలం చేయడం ఇష్టం లేక సమీర అప్పటికి మౌనం వహించేది.

అయితే ఒక్క విషయం మాత్రం సమీర సరిగానే గుర్తించింది. అదేమంటే

## బరువు తగ్గించే సూ(టి)ప్

**తిండి తగ్గించకుండానే బరువుతగ్గాలనుకుంటున్నారా? అయితే తోటకూర, టమోటాలు, ఉల్లిపాయలు, బెంగుళూరు మిరపకాయలు, కాసింత ఉప్పు, పెప్పర్ వేసి ఉడకబెట్టిన సూప్‌ని రాత్రి భోజనంగా తీసుకోండి. పగలు మిగిలిన ఆహారపదార్థాలని ఎలా తీసుకున్నా బరువు పెరగకుండా ఈ సూప్ చూసుకుంటుంది. కూరల్లో వాడే ఉల్లిపాయలు, అల్లం మొదలైన వాటిని ఫ్రై చేయకుండా, వాటి తొక్కలతో సహ మైక్రో ఒవెన్‌లో ఉడకపెట్టుకుని ఆ ముక్కలని కూరల్లో కలుపుకుంటే శరీరంలో పెరిగే కొలెస్ట్రాల్‌ని నియంత్రించవచ్చు.**



**–మురళి**

శశాంక డబ్బు మైకంలో పడిపోయాడని. ఆ మైకం అతన్ని పూర్తిగా కమ్మక ముందే అతన్ని మేల్కొలపాలన్నది ఆమె అభిప్రాయం.

తనకు డబ్బు లేదు కాబట్టే సమీర తల్లిదండ్రులు తమ పెళ్ళికి సమ్మతించలేదని శశాంక అభిప్రాయపడ్డాడు. అది నిజం కూడా. అందుకే డబ్బు సంపాదించి తనంటే ఏమిటో ప్రూవ్ చేయాలని డబ్బు సంపాదన ఒక ఛాలెంజ్‌గా తీసుకున్నాడు. అందులో విజయం సాధించాడు కూడా.

అయితే శశాంక నెమ్మది నెమ్మదిగా ఆ ఊబిలో కూరుకుపోసాగాడు. అవసరానికి మించిన డబ్బు సంపాదన అనర్థహేతువు అని గ్రహించలేకపోయాడు.

అతనికి ప్రేమించి పెళ్లిచేసుకున్న సమీరతో సమయం గడపడం కంటే బిజినెస్ వ్యవహారాలతో సమయం గడపడంలోనే ఆనందం లభించసాగింది.

ఆ రోజు ఉదయాన్నే లేవగానే శశాంక పెళ్ళిరోజు గురించి మాట్లాడతాడేమోనని ఎదురుచూసింది సమీర. అయితే శశాంక మామూలుగానే బ్రేక్‌ఫాస్ట్ తీసుకుని బ్రీఫ్‌కేసుతో బయలుదేరిపోయాడు.

మనసులో బాధపడుతూనే సమీర ''శశాంకా! ఈ రోజు మన పెళ్లిరోజు'' అని గుర్తుచేసింది. ''అవును కదూ! సారీ సమీరా! మరచిపోయాను. ఈ రోజు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ ఉంది. నా ప్రెజెన్స్ తప్పనిసరి. అది లేకపోతే ఈ రోజంతా నీతోనే గడిపేవాణ్ణి. ఎన్నిపనులున్నా క్యాన్సిల్ చేసుకుని సరిగ్గా అయిదింటికి నీముందుంటాను. నీవెలా స్పెండ్ చేయాలనుకుంటే అలా గడుపుదాం. ఓ.కె! '' అంటూ శశాంక బ్రీఫ్‌కేసు తెరిచి చెక్‌బుక్ బయటకు తీశాడు.

ఒక చెక్కు మీద అంకెలు వేసి సంతకం పెట్టి సమీరకు అందిస్తూ ''పాతికవేలకు చెక్ వ్రాసాను. నీకేం కావాలో కొనుక్కో! సరిపోదనుకుంటే క్రెడిట్ కార్డు ఉపయోగించు. సందేహించకు. బై! సాయంత్రం కలుద్దాం'' అని చకచకా నడుచుకుంటూ వెళ్ళి కారు స్టార్ట్ చేసుకుని వెళ్ళిపోయాడు.

సమీర, శశాంక అందించిన చెక్ వంక చూసింది. అందులోని శశాంక సంతకం తనను చూసి పరిహసిస్తున్నట్లు ఫీలయింది సమీర.

'ఇదేనా నేను శశాంక నుంచి కోరుకున్నది? ఇందుకేనా నేను అయినవాళ్లను వదులుకుని శశాంకను పెళ్లిచేసుకున్నది' అని మనసులో పరితాపం చెందింది సమీర. ఆమె, శశాంక ఇచ్చిన చెక్కును నలిపి గిరాటు వేసింది.

ఆ సాయంత్రం శశాంకతో కలసి బీచ్‌కి వెళ్లినప్పుడు అతని ఒడిలో తలపెట్టుకుని పడుకుని ఏం మాట్లాడాలో ఆలోచించింది.

అయితే శశాంక ఆమెకా అవకాశం ఇవ్వలేదు. రాత్రి పదిగంటలయినా ఇంటికి రాలేదు. ఎంతగా ప్రయత్నించినా ఫోన్‌లో కూడా దొరకలేదు.

భర్త కోసం ఎదురుచూస్తూ, వెన్నెలలో పచార్లు చేస్తున్న సమీరకు పెళ్లయిన తొలి రోజుల్లో అతనితో గడిపిన వెన్నెల సమయాలు జ్ఞాపకానికొచ్చాయి. ''ఆ రోజులు ఎంత బావుండేవి? డబ్బు వాసన తెలియని శశాంక మనసెంత నిర్మలంగా ఉండేది?'' అనుకుంది.

సంతోషానికి తాను చెప్పిన నిర్వచనం జీవితాంతం గుర్తుంచుకుంటానన్న శశాంక్ అతి త్వరగా అది మరచిపోయి డబ్బు మైకంలో పడిపోయాడు.

ఇంతకాలం తాను అతనిలో మార్పు వస్తుందని నిరీక్షించింది. ఇప్పటికీ తను రాజీపడిపోతే శశాంక ఎప్పటికీ తనకు దగ్గరకాలేడు. సమీర బంగ్లాలోనికి నడిచింది.

బెడ్‌మీద పడుకుంటే, సాయంత్రం బెడ్‌మీద పరచిన మల్లెలు నవ్వినట్లనిపించింది. సమీర మనసులో ఏం చేయాలో నిర్ణయించుకుంది.

పదకొండుగంటలు దాటుతుండగా బయట శశాంక కారువచ్చి ఆగిన శబ్దం వినవచ్చింది. ఎప్పటిలా సమీర అతనికి ఎదురువెళ్లలేదు.

శశాంక ఆమె పడుకున్న బెడ్‌రూమ్‌లోకి వస్తూనే ''సారీ సమీరా! ఎంత ప్రయత్నించినా రాలేకపోయాను. మీటింగ్ వదిలివచ్చే పరిస్థితి కాదు. లక్షలతో వ్యవహారం. ఇక తెల్లవారేంతవరకూ నీతోనే ఉంటాను. నిన్ను నిద్రపోనివ్వను'' అని ఆమెను దగ్గరకు తీసుకోబోయాడు.

సమీర అతనికి దూరంగా జరిగి ''డోన్ట్ టచ్‌మీ! నన్ను తాకే అర్హత పోగొట్టుకున్నావు'' అంది తీవ్రంగా. ఏడ్చి ఏడ్చి ఆమె కళ్ళు ఎర్రమంకెన పూవుల్లా తయారయ్యాయి.

సమీర నుంచి అటువంటి ప్రతిఘటన ఊహించని శశాంక నిరుత్తరుడయ్యాడు. ''శశాంకా! చాలాసార్లు చెప్పాను. నీవు డబ్బును ప్రేమిస్తూ నన్ను నిర్లక్ష్యం చేస్తున్నావని. అయినా నీవు లక్ష్యపెట్టలేదు. ఈ రోజుతో మన బంధం తెగిపోయింది.

నేను ప్రేమించిన శశాంక ఇప్పుడు లేడు. నీవు డబ్బు మైకంలో పడిపోయిన ఉన్మాదివి. నీకు ప్రేమించే మనసు లేదు. రేపు ఉదయమే ఇల్లు విడిచి నీ నీడ కూడా పడనంతదూరంగా వెళ్లిపోతాను. నన్ను కలిసే ప్రయత్నం చేయకు. చేస్తావని కూడా నేననుకోవడంలేదు. నేను లేకపోతే నీకు మరింత స్వేచ్ఛ లభిస్తుంది. నాతో గడిపే ఆ కొద్దిక్షణాలు కూడా డబ్బు సంపాదనకే వెచ్చించు. బ్యాంకు బ్యాలెన్స్ పెంచుకో! దయచేసి రేపు ఉదయం వరకూ నన్ను తాకడం గాని, మాట్లాడ్డానికి ప్రయత్నించడం గానీ చేయకు. లీవ్ మీ ఎలోన్!'' సమీర వెక్కి వెక్కి ఏడుస్తూ దిండులో తలదాచుకుంది.

శశాంక నిశ్శబ్దంగా ఆ గది విడిచి బయటకు వచ్చేసాడు. బయట వెన్నెల పిండారబోసినట్టుంది. అతను పచ్చికమీద తలకింద రెండు చేతులూ పెట్టుకుని పడుకున్నాడు. ఆకాశంలోని జాబిల్లి, ఒంటరిగా ఉన్న తనను చూసి వెక్కిరిస్తున్నట్లనిపించింది.

అతను సమీరకు వెన్నెలంటే ఎంత ఇష్టమో గుర్తుచేసుకున్నాడు. పున్నమిరాత్రులు గతంలో ఎంతో బాగా ఎంజాయ్ చేసేవాళ్ళు. అది గుర్తుకువచ్చి


ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం

ముత్యాల సరాలు

**తీర్పు**

ఎదటివారిలో తప్పులు వెదకడం ప్రతివారికీ పరిపాటి. "తప్పులెన్నువారు తమ తప్పులెరుగరు" అని ఆర్యోక్తి. క్రీస్తు సూక్తి చూడండి: " ఇతరులపై తీర్పు చెప్పకండి వాళ్ళుకూడా మీపై తీర్పు చెబుతారు. మీరు కొలిచిన కొలతతోనే ఇతరులు మీకు కొలుస్తారు. నీ కంటిలో దూలం పెట్టుకొని ఎదటివాడి కంటిలో నలుసును తీయబోతావెందుకు? మొదట నీ కంటిలో దూలాన్ని తీసివేసుకొని, స్పష్టంగా చూడగలిగిన స్థితి ఏర్పడ్డాక, ఇతరుల కళ్ళలో నలుసులు తీసే ప్రయత్నం చెయ్యి... లోకంలో ఎవరూ నీతిమంతులు లేరు... తీర్పు తీర్చుట దేవుని పని, నీది కాదు".

యేసు తన జీవితకాలంలో ఇలాంటి సూక్తులు ఎన్నో చెప్పాడు. ఆయన పవిత్ర జీవితమే ఒక పెద్ద సూక్తి. ఆయన పుట్టుక, మరణం, ఆరోహణం, ఆయనపై కువిమర్శలు, సద్విమర్శలూ అన్నీవున్న పుస్తకాన్ని ప్రేమబాట అంటారు 764 పేజీలు, మాకు వ్రాస్తే ఉచితంగా పంపిస్తాం.

ఇదీ అడ్రస్

**నిరీక్షణ** పోస్ట్‌బాక్స్ నెం.608
సీతమ్మధార, విశాఖపట్నం - 530 013

ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం

**ఎం.ధర్మరాజ్**

చదువు: ఎ.ఎం.ఐ.ఇ, వయసు: 22 సం.లు, హాబీలు: సంగీతం వినటం, అడ్రస్: ఎం.ధర్మరాజ్, సన్ ఆఫ్ భౌరి, పల్లిపేట జంక్షన్, నర్సన్నపేట, శ్రీకాకుళం జిల్లా-532421

**బి.వీర అప్పారావు**

చదువు: పదవతరగతి, అడ్రస్: బి.వీర అప్పారావు, ఇం.నెం 19-1-84, జోగినాయుడు గారి వీధి, గవరపాలెం, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లా

**బి.సుధాకర్**

చదువు: ఇంటర్, వయసు:18సం.లు, హాబీలు: క్రికెట్, అడ్రస్: బి.సుధాకర్, సన్ ఆఫ్ రామచంద్రుడు, ఇం.నెం 4/717, శాంతినగర్, యర్రగుంట్ల, కడప జిల్లా-

**డి.నాగేంద్రబాబు**

వయసు: 26సం.లు, హాబీలు: కలంస్నేహం, అడ్రస్: డి.నాగేంద్ర బాబు, పోస్ట్ బాక్స్ నెం:647, కోడ్ నెంబర్ 13007, కువైట్

**ఎం.కుమారస్వామి**

చదువు: ఇంటర్, హాబీలు:

# హలో ఫ్రెండ్

ధ్యానము, అడ్రస్: ఎం.కుమారస్వామి, ఇం.నెం 8-27, నగునూరు, హనుమాన్‌నగర్, కరీంనగర్ జిల్లా-505415

**డి.దశరథ**

చదువు: బి.ఏ, వయసు: 21 సం.లు, హాబీలు: క్రికెట్, అడ్రస్: డి.దశరథ, సన్ ఆఫ్ ఎల్లయ్య, ఆర్.బి.నగర్, ఇం.నెం 1-7-341/1, భువనగిరి-508116

**ఎం.అంజి**

చదువు: బి.కాం, వయసు: 19సం.లు, హాబీలు: కవితలు రాయటం, అడ్రస్: ఎం.అంజి, ఇం.నెం 5-83/22, బి.సి కాలనీ, మునిపల్లి పోస్ట్, నిజామాబాద్ జిల్లా-503224

**ఎం.కుమార్**

చదువు: ఇంటర్, వయసు: 19సం.లు, హాబీలు: వ్యాయామం, అడ్రస్: ఎం.కుమార్, ఇం.నెం 17-2-230, రీజినల్ హాస్పిటల్, ఇందిరానగర్, గోదావరిఖని-505209

**డి.గంగాధర్**

చదువు: బి.ఏ, వయసు: 25సం.లు, హాబీలు: పుస్తక పఠనం, అడ్రస్: డి.గంగాధర్, ఇం.నెం 8-3-46/2బి, మెట్టుగూడ, మహబూబ్‌నగర్-509002

**జి.సంతోష్‌కుమార్**

చదువు: బి.ఏ, వయసు: 22సం.లు, హాబీలు: క్రికెట్, అడ్రస్: జి.సంతోష్‌కుమార్, సన్ ఆఫ్ నారాయణ, ఇం.నెం 7-54, వాటర్‌ట్యాంక్ దగ్గర, బిర్కూర్, నిజామాబాద్-503321

516309

**పి.వి.సుబ్బారెడ్డి**

చదువు: పదవతరగతి, వయసు: 21సం.లు, హాబీలు: మ్యూజిక్ వినటం, అడ్రస్: పి.వి.సుబ్బారెడ్డి, చాముండేశ్వరి పేట, సిద్ధాంతం, కడప జిల్లా

---

శశాంక గాఢంగా నిట్టూర్చాడు. తప్పు ఎక్కడ దొర్లిందో అతనికి తెలుసు. కానీ ఎప్పటికప్పుడు ఆ తప్పు సరిదిద్దుకోవాలనుకుంటూనే బలహీనతకు లోనయ్యాడు. అందుకు సమీర ఏం శిక్ష విధించిందో అతను అర్థం చేసుకున్నాడు.


సమీర లేకుండా తను బ్రతకగలడా? అంతకంటే మరణం నయం కానీ సమీర తనకు దూరం కావాలని నిర్ణయం తీసుకుంది. సమీర మనసు తనకు బాగా తెలుసు. ఎంతో ఆలోచించి నిర్ణయం తీసుకుంటుంది. ఒకసారి నిర్ణయం తీసుకున్నాక వెనక్కు మరలదు. తాడు తెగే వరకూ లాగాడు. శిక్ష అనుభవిస్తున్నాడు.

శశాంక చాలాసేపటివరకూ బయటే ఉండిపోయాడు. ఆ తరువాత అతను బంగ్లాలోపలకు నడిచాడు. సమీర నిద్రపోయిందో, లేదో తెలియదు. కదలకుండా మంచం మీద పడుకుని ఉంది. అతను డ్రాయింగ్ రూమ్‌లోని సోఫా మీద నడుంవాల్చాడు.

అతనికి అక్కడ నలిగిపడి ఉన్న చెక్కు కనిపించింది. దాన్ని అందుకుని విప్పి చూశాడు. అది ఉదయం సమీరకు తను సంతకం చేసి ఇచ్చిన చెక్కు. తను సంతకం చేసి ఇచ్చిన చెక్కు సమీరకు ఏమాత్రం సంతోషం కలిగించక పోవడం అతను ఈసారి బాగా అర్థం చేసుకున్నాడు.

తెల్లవారింది. సమీర సూట్‌కేసుతో బయలుదేరుతుందని ఊహించాడు. కానీ అలా జరగలేదు. సమీర ఇంకా మంచం మీద పడుకుని ఉంది. అనుమానం వచ్చి ఒంటిమీద చేయి వేసి చూసాడు. టెంపరేచర్ చాలా ఎక్కువగా ఉంది.

శశాంక వెంటనే డాక్టర్‌కి ఫోన్ చేసాడు. డాక్టర్ పర్సనల్‌గా వచ్చి చూసి మందులు ఇచ్చి వెళ్లాడు. సమీర కోలుకోవడానికి పదిరోజులు పట్టింది. ఆ పది రోజులూ శశాంక ఎక్కడికీ వెళ్లలేదు. క్షణం విడవకుండా సమీరకు సేవలు చేసాడు. సమీర మాత్రం శశాంకతో ముభావంగానే మసిలింది.




సమీర ఆరోగ్యం మెరుగుపడింది. శశాంక ఆమెకు యాపిల్ జ్యూస్ అందిస్తూ ''సమీరా! నిజంగానే నన్ను విడిచి వెళ్లిపోతావా?'' అని అడిగాడు. సమీర మౌనం వహించింది.

''నిజం చెబుతున్నాను సమీరా! ఇకనుంచి నీ కోసమే బ్రతుకుతాను. ప్రామిస్!'' అన్నాడు శశాంక. సమీర అతని వంక అపనమ్మకంగా చూసింది.

శశాంక కళ్లల్లో సన్నటి నీటి తెర కదిలింది. ''సమీరా! డబ్బుతో నీకు సంతోషం కలిగించాలన్న అహంతో చెక్కు మీద సంతకం చేసి ఇచ్చాను. అది నీకే మాత్రం సంతోషాన్ని ఇవ్వలేదని నీవు విసిరిపారేసిన చెక్కు ద్వారా తెలుసుకున్నాను. అందుకే ఈసారి నేను మారానని నిన్ను నమ్మించడానికి, నీకు సంతోషం కలిగించడానికి నీ గుండె మీద సంతకం చేస్తున్నాను. మన ప్రేమ సాక్షిగా ఇది సత్యం '' శశాంక, సమీర పైట తప్పించి ఆమె ఎదమీద ''యువర్స్ ఎవర్ శశాంక'' అని సంతకం చేసాడు.

సమీర ఒక్క క్షణం అతని కన్నుల్లోకి చూసి శశాంకను బలంగా హృదయానికి హత్తుకుంది. ఇరువురి హృదయాలు ఒకదానితో ఒకటి ఐక్యమయ్యాయి. అతని హృదయస్పందన ఆమె హృదయం గ్రహించింది.

''శశాంకా! నిన్ను నమ్ముతున్నాను. నా గుండె మీద నీవు చేసిన సంతకం చేవ్రాలు కాదు. ప్రేమవ్రాలు. అది నిరంతరం నిన్ను నాకు చేరువగా ఉంచుతుంది'' అంది సమీర. ఆమె కౌగిలి శశాంక కెంతో హాయినిచ్చింది.

ఈసారి వెన్నెల వాళ్ళకెంతో చల్లగా అనిపించింది. ★